## ఉగాది కథల పోటీలో రూ. 600/- బహుమతి పొందిన కథ



# జీవన రవళి

— జి. మీరా చంద్రశేఖర

అదో పెద్ద గర్ల్స్ మెట్రిక్యులేషన్ స్కూల్. ఎల్.కెజి నించి ప్లస్ టు దాకా మంచి చదువుకీ, డిసిప్లిన్‌కీ పెట్టింది పేరు. క్లాస్ రూంలలోకి చూస్తే స్కై బ్లూ రిబ్బన్లు కట్టిన జడలు, పోనీ టైల్స్‌లో, ఎట్రాక్టివ్‌గా ఉన్న స్కైబ్లూ స్కర్ట్, వైట్ కాలర్డ్ షర్ట్‌ల మీద స్కైబ్లూ ఓవర్ జాకెట్‌లలో కన్నుల పండువుగా, చూడముచ్చటగా ఉన్నారు స్టూడెంట్స్.

పదిన్నర అయింది ... మానిటర్లకి క్లాస్ డిసిప్లిన్ అప్పచెప్పి, ఏ మాత్రం శబ్దం వచ్చినా ముందర వాళ్ళ తాట వలిచేస్తామని గట్టిగా బెదిరించి, ప్రస్తుతం హెడ్ మిస్ట్రెస్ రూంలో సమావేశమయ్యారు టీచర్లు.

"ఈవిడ ఎందుకు పిలిచిందిరా దేవుడా! ఏం జరగబోతోందో ఏమిటో" అనుకుంటూ ఒకర్నొకరు ప్రశ్నార్థకంగా చూసుకుంటూ టెన్షన్‌తో కూర్చునున్నారు.

ఇంగ్లీష్ టీచర్ చందన కేసి డైరెక్ట్‌గా చూసింది హెచ్.ఎమ్.

"మొన్న మీ క్లాస్‌లో జరిగిన విషయం అందరికీ చెప్పండి. ఆ విషయం బైటికి పొక్కడానికి వీల్లేదు.. పొక్కిందో.." అందరికేసీ సీరియస్‌గా చూస్తూ అర్థోక్తిలో ఆపేసింది. అందరూ గబగబా తలలూపేశారు.

"నా ప్లస్ టు క్లాస్‌లో ఒక స్టూడెంట్ ప్రెగ్నెంట్ అయింది" ఏ ఉపోద్ఘాతం లేకుండా చెప్పింది చందన.

షాక్‌తో ఎవరికీ నోరు పెగలలేదు. నెత్తిన పిడుగు పడ్డట్లు వెర్రి చూపులు చూస్తూ కూర్చుండిపోయారు.

కొంచెం సేపటి భయంకర నిశ్శబ్దం తరవాత ... ఒక్కసారి కలకలం ...

"ఈమధ్యన భోయ్ ఫ్రెండ్స్, ప్రేమలేఖలు వ్రాసుకోడం అవీ కాస్త ఎక్కువగానే ఉన్నాయని తెలుసు - కానీ, ప్రెగ్నెన్సీ ... దిసీజ్ టూ మచ్! ఇంక మన స్కూల్ పేరు బురదలో దొర్లుతుంది..." — ఆవేదన.

"ఇంతకీ ఎవరో ఆ పిల్ల! బరితెగించిపోయింది" ఈసడింపు.

"ఎవరైతేనేమి? ఆ పిల్ల పేరెంట్స్ ఎంత కుమిలిపోతున్నారో!" పరితాపం.

"అనలిలాంటి వెధవల్ని స్కూల్లోంచి తీసి పారెయ్యాలి. లేకపోతే మిగతావాళ్ళకి మార్గదర్శకులౌతారు" - కోపోద్రేకాలు.

"ప్చ్! ఏం పిల్లలో ఏం లోకమో! అంతా తలరాత" - మెట్ట వేదాంతం.

"ఆ పిల్లెవరై ఉంటుందబ్బా!? ఇప్పుడింక ఏం చెయ్యబోతోందో?" కుతూహలం - రకరకాల ఫీలింగ్స్ వ్యక్తం చేశారు.

ఇలా ఎవరికేది బుర్రలో కొస్తే అది అనేస్తూండటంతో ఆ రూం కాస్తా క్షణంలో చేపల సంతలా తయారైంది. హెచ్.ఎమ్. కోపంగా లేచి నుంచునే సరికి చిటికెలో అంతా శిలా సదృశంగా బిగిసిపోయారు.

"ఆ పిల్ల ఎవరన్నది అప్రస్తుతం. తన తల్లిదండ్రులకి తెలిస్తే సరికి పాతరేస్తారనీ, వాళ్ళ కట్టుడులూ, ఆంక్షలూ ఎక్కువైపోయి, వాటిని మీరి, స్వేచ్ఛ కోసం పరితపించటంలో ఇలా అయిందనీ, మరి జన్మలో ఇలా చెయ్యననీ పిల్ల ఏడవటంతో, నేనూ, మిసెస్ చందనా కలిసి మొన్న మధ్యాహ్నమే డాక్టర్‌తో సంప్రతించి, ఎబార్షన్ చేయించేశాము. ఇప్పటికి మీ కుతూహలం కొంత తగ్గిందనుకుంటాను." కొందరు ఆవిడ తీక్షణ దృక్కుల్ని తట్టుకోలేక, తలలొంచుకున్నారు.

"ఇంతకీ మిమ్మల్ని పిలిచిందెందుకంటే, పేరెంట్స్ తర్వాత పిల్లలకి దిక్కూ మొక్కూ ఎవరైనా ఉన్నారూ అంటే అది మనమే. పేరెంట్స్ చండశాసనులైతే ఆ అమాయకులు మన దగ్గరకొచ్చి చెప్పుకోవడాన్ని మనం ప్రోత్సహించాలి. వాళ్ళ సమస్యల్ని అర్థం చేసుకుని పరిష్కరించడం మన కర్తవ్యం."

"ఔ"నన్నారందరూ.

"ఇంతకీ ఆ పిల్లకేస్ విని, ట్రీట్ చేసిన గైనకాలజిస్ట్ డాక్టర్ సుముఖి. ఆమె భర్త రాజశేఖర్, సైకియాట్రిస్ట్, స్వచ్ఛంద సమాజ సేవకి ధారాళంగా సహాయం చేయటమే కాక, ఉపన్యాసాలు, పత్రికల ద్వారా చాలా విషయాలు, మెడికల్‌వి, ప్రజలకి తెలియ జేస్తూంటారట. మన స్కూల్లో పెచ్చు పెరుగుతున్న డిసిప్లినరీ ప్రాబ్లెమ్స్ అవీ విని, ఒకసారి ఇక్కడకొచ్చి, మన స్టూడెంట్ల పేరెంట్స్‌తో మాట్లాడతాననీ చెప్పారు. సో - మీ మీ క్లాసుల్లో పిల్లల డే బుక్స్‌లో రాసుకోమని చెప్పండి.

"ఒక ముఖ్య విషయంపై మాట్లాడటానికి రాబోయే ఆదివారం ప్రొద్దున్నే పది గంటలకి వాళ్ళ పేరెంట్స్ స్కూల్ ఆడిటోరియంలో ఉండాలనీ, అందరూ తప్పక రావాలనీ గట్టిగా చెప్పండి - నౌ, యుకెన్ గో-"

ఆదివారం - ప్రొద్దున పది గంటలు...

స్కూల్ ఆడిటోరియం పేరెంట్స్‌తో కిటకిటలాడిపోతోంది.

"హాయిగా రిలాక్స్ అవ్వాల్సిన రోజు."


"అయ్యో! 'చాణక్య' సీరియల్ పోయిందివాళ!"

"కేబుల్ టీ.వీ. లో "బ్లేమ్ ఇట్ ఆన్ రియో" ఇంగ్లీష్ సినిమా కేసెట్ వేస్తానన్నాడు. ప్చ్! రాకపోతే పిల్లలకి ఎక్కడ కక్ష కట్టి మార్కులు కోసేస్తారో నసే భయంతో చచ్చినట్లు వచ్చాం..."

ఇలా విసుక్కుంటూ, వర్రీ అయిపోతున్న వారెక్కువా, "ఎందుకు, ఏం చెప్పాలని పిలిపించారో!" అని ఆలోచిస్తున్న వారు బహు తక్కువగా ఉన్నారు...

హెచ్. ఎమ్. కరెస్పాండెంట్‌లతో పాటు, విజ్ఞానం, తెలివితేటలు ఇచ్చి ఒకరకమైన తేజస్సుతో ఆకర్షణీయంగా, నిర్మలంగా ఉన్న ఒకామె డయాస్ మీదికొచ్చింది. గులాబి రంగు శారీలో తెల్లగా, పొడుగ్గా, నాజూగ్గా, ఉన్న ఆమె తామనుకున్నట్లు యాభయ్యో పడిలో ఉన్న వ్యక్తి కానేకాదు! మహా అయితే ముప్పై నాలుగు, ముప్పై ఐదు ఏళ్లుంటాయేమో! అంతే-

Vemakoti Seeta Rama Sastry
WRITER A. E. B J&O (Retd)
RAMAKRISHNA NAGAR
Plot No. 24
SRIKAKULAM.



కానీ, హెచ్.ఎమ్. పరిచయం చేశాక, లేచి హుందాగా మైక్ దగ్గరకొచ్చి, మంద్రంగా, మృదువుగా ఉన్న కంఠస్వరంతో, స్వచ్ఛమైన ఉచ్చారణతో మొదలు పెట్టిన డాక్టర్ సుముఖి, ఒక విధంగా అందర్నీ ఆదిలోనే ఆకట్టుకుంధి...

"డియర్ పేరెంట్స్!...

మీ పిల్లల్ని ఎలా పెంచుకోవాలన్నది మీకు తెలియచెప్పటానికి రాలేదు నేను. ఎమోషనల్‌గా ఇన్‌వాల్వ్ అయిపోయినప్పుడు విచక్షణని కోల్పోవడం జరుగుతూనే ఉంటుంది. ఆ క్రైసిస్‌ని ఎలా టాకిల్ చెయ్యాలన్నా విషయం లోనూ, అసలది రాకుండా చూసుకోవటానికి కొన్ని సూచనలిద్దామనే సదుద్దేశం తోనే నేనిక్కడ కొచ్చాను-...

క్లాసులో వచ్చే మార్కులు, రాంక్‌లే సర్వం కాదు. పది నించి పదహారేళ్ల మధ్యప్రాయం అన్నది పిల్లల వ్యక్తిత్వాలకి మంచి పునాదులు వేసి, కాంక్రీట్‌గా చేయాల్సిన టైం. "చదవండి" - "చదవండి" అంటూ వాళ్లని ఊదరకొట్టటం పనిగా పెట్టుకోకండి. వాళ్లల్లో వ్యక్తిత్వాన్ని, సరైన అవగాహనని రూపొందించ టానికి కొంత సమయం గడపండి.

వాళ్లకి శారీరకమైన మార్పుల గురించీ, సెక్స్ గురించీ, అందులో తొందర పాటు వల్ల వచ్చే నష్టాల గురించీ కామ్‌గా, ఒక సబ్జక్ట్ లాగా చెప్పటం తల్లి చెప్పాల్సిన ముఖ్యమైన పాఠం. కలివిడిగా ఉండాలని చెప్తూనే మగ పిల్లలతో స్నేహాన్ని ఒక హద్దులో ఉంచా లని చెప్తారేగాని ఎందుకన్నది విడమరచి చెప్పరు. కారణాలు చెప్పకుండా, ఏదైనా సరే, "ఇలా చెయ్యొద్దు" అది అంతే! ఇది ఇంతే!" అని ఖండించి, అదిలించటం వల్ల వాళ్లలో మొదట కుతూహలాన్ని తర్వాత మొండితనాన్ని రేకెత్తించి మనకి చెప్పకుండా చేసేట్లు మనమే ప్రోత్సహిస్తాం.

ఇంగిత జ్ఞానం తెలిసిన టీనేజ్ పిల్లల్ని ఎడల్ట్స్ గానే ట్రీట్ చెయ్యాలి తప్ప "చిన్న పిల్లలు. - వీళ్లకేం తెలుసు" అని తీసిపారెయ్యకూడదు. సరే! మీ పిల్లలు ఒక పొరపాటు చేసి, మీతో చెప్పటానికి, సాంత్వన కోసం వచ్చినప్పుడు మీలో ఎందరు వాళ్లని కొట్టకుండా, తిట్టకుండా మీ సమానస్థులతో మాట్లాడి నట్లు మాట్లాడారో, ఒక ప్రాబ్లెమ్‌ని డిస్కస్ చేశారో ఆలోచించుకోండి-" ఆగిందామె. ఆలోచించుకోడానికి టైం ఇస్తున్నట్లు! ఆవిడ కంఠస్వరంలో ఉందో లేక చెప్తున్నదాన్ని చాలా సింపుల్‌గా, మనసుకు హత్తుకు నేలా చెప్తూండటంలో ఉందో - అక్షరం పొల్లు పోకుండా వింటున్నారంతా...

"చిన్నవాళ్లు - వాళ్లకి చెప్పకపోతే ఎలా తెలు స్తుంది" - అనే సదుద్దేశం తోనే వాళ్లకెటువంటి ఫ్రీడం ఇవ్వకుండా కట్టడిలో పెట్టేస్తారు. వాళ్లని తీసి పారేసినట్లు మాట్లాడటం వల్ల వాళ్లెప్పటికీ సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో, ధైర్యంగా నిర్ణయాలు తీసుకోలేకుండా తయారౌతారు. అలా అని, చెప్పకుండా అన్నీ వాళ్లకే ఒదిలెయ్యకూడదు. "అతిసర్వత్ర వర్జయేత్" అన్నట్లు ఏదీ అతిగా చెయ్యకూడదు.

వాళ్ల ప్రవర్తననీ, ఆలోచనల్నీ చక్కని పంథాలో నడిచేట్లు చేస్తూనే టీనేజ్ పిల్లల్ని మన ఫ్రెండ్స్‌లా ట్రీట్ చేస్తూ, అప్పుడప్పుడూ "ఇది ఇలా చేస్తే ఎలా ఉంటుందంటావు?" అని చిన్న చిన్న సలహాలు అడుగుతూ ఉంటే వాళ్లలో ఆత్మవిశ్వాసం ఉంటుంది. ఇవి కాక, అతి ముఖ్యంగా, జీవితంలో ఏం చేసినా, ఏం జరిగినా మీ దగ్గిర కొచ్చి చెప్పుకోగల సన్నిహి తత్వం, నమ్మకం, చనువు ఏర్పడి మీ మధ్య హెల్దీ రిలేషన్‌షిప్‌ని రూపొందిస్తుంది.

పిల్లలకి ఎన్నో రకాల టెంప్టేషన్స్ ఉంటాయి. ఉత్సాహం, కుతూహలం ఉరకలు వేస్తూంటాయి. తప్పులు, పొరపాట్లు చేసి తీరుతారు. మీరు ఇంట్లో "ఎంత బాగా చూసుకుంటున్నామో" అని అనుకున్నా బయటి ప్రభావాలకి లొంగిపోయి కొన్ని చెడ్డ పనులు కూడా చేయచ్చు. అందుకని చిన్న పొరపాట్లకి చితక బాదెయ్యటం, "పెద్ద" పొరపాట్లకి ఇంట్లోంచి గెంటెయ్యటం వల్ల మీరు బావుకునేదేమిటి? ఆ జన్మాంతం ఉండే దుఃఖావేదనలు. మీ పిల్లల భవిష్య త్తు, వాళ్ల, మీ సంతోషాలు మీ చేతుల్లోనే ఉన్నాయి...

ఈ ఉపోద్ఘాతానికంతకీ కారణం ఉంది!

మీ పిల్లలు చదువుతున్న ఈ స్కూల్ విషయం... మీలో చాలా మంది పిల్లలే పదేళ్ల వయసు నించీ ప్రేమ లేఖలు వ్రాయటంలో దిట్టలనీ, ఆల్‌మోస్ట్ అందరికీ బాయ్ ఫ్రెండ్స్ ఉన్నారనీ కొందరికి ఏకంగా లవ్ ఎఫైర్స్ ఉన్నాయనీ, మరికొందరు తాము ప్రేమి స్తున్నామనుకుంటున్న వాడికోసం "ఏమైనా" చేసే పరిస్థితిలో ఉన్నారనీ, ఇంకా కొందరు ఏకంగా పెళ్లే చేసేసుకోవాలని అనుకుంటున్నారనీ మీలో ఎంత మంది పేరెంట్స్‌కి తెలుసు?? వాళ్లకి సెక్స్ గురించి ఎంతో కొంత దగ్గర్నించి, చాలా వరకు అవగాహన ఉందని చెప్తే మీకు షాక్‌లా తగుల్తుందనుకుం టాను...?" ఆన్సర్ కోసం చూస్తున్న దానిలా ఆగింది.

"ఆ! ఏమిటి?"

"ఆడపిల్లల స్కూల్లో చదువుతున్న వెధవలకి బాయ్ ఫ్రెండ్స్ ఎక్కణ్ణించి వచ్చి తగలడ్డట్లూ?"

"ఏమో మరి! ఆ మధ్యన పోస్టులో మా అమ్మాయి కెవడో వ్రాశాడు" "ఎవరో ఏం ఖర్మ! అక్షరాలా మా ప్రక్కింటబ్బాయ్ మా పిల్లకో నోట్ పంపించాడు - "రాత్రి తొమ్మిదింటికి ఇంటివెనకకి రా. ఐ వాంట్ టు కిస్ యూ" అని. అది మా చేతిలో పడ్డంతో దాన్ని చితగ్గొట్టి, వాడి పేరెంట్స్‌కంతా చెప్పి వీర బాదుడు బాదించాం."

ఇలాంటి ఆవేశ, ఆందోళనలతో కూడిన వ్యాఖ్యాల నుంచి, "మా అమ్మాయి ఇలాంటి పనులేమైనా చేస్తోందని తెలిస్తే, అక్షరాలా కాళ్లు విరగ్గొట్టి ఇంట్లో కూర్చోపెడతాం", దాకా వినవచ్చాయి. మొత్తానికి ఆమె చెప్పిన దాంతో అందరి మనసుల్లోనూ అలజడి మొదలైంది.

చిన్నగా నవ్వింది డా॥ సుముఖి.

"ఆ పిల్లలెవరి పిల్లలని తెలుసుకోడం కాదు ముఖ్యం. - "కాళ్లిరగేసి", చదువు మాన్పించి, ఇంట్లో కూర్చోపెట్టి పాజమ్మలని చెయ్యటం అంతకంటే కాదు. దీన్నే టీనేజ్ "ఇన్‌ఫాచుయేషన్" అంటారు. ఆల్ దిస్ ఈజ్ పార్ట్ ఆఫ్ గ్రోయింగ్ అప్. మన చిన్నప్పుడు ఇంత ఎవేర్‌నెస్ లేక మనమింత ఫార్వర్డ్‌గా లేము. కానీ, ఇంత వయసొచ్చి, ఇంత చదువుకునీ కూడా ఇలా కోపోద్రేకాలతో చిన్న పిల్లల్లా రియాక్ట్ అవటం ఏం బాగాలేదు! చిత్రమేమిటంటే రమారమి అందరు పేరెంట్స్ ఇలాగే రియాక్టవుతూండటం!

అసలు ఈ మధ్యకాలంలో టివి ఎడ్వర్టయిజ్ మెంట్స్, మేగజీన్స్‌లో వచ్చే ఎడ్వర్టయిజ్‌మెంట్లు, వీడియో కేసెట్లలో వచ్చేవి చూస్తూనే ఉన్నాం కదా! మనమీద ఇవేం పెద్ద ప్రభావం చూపించక పోవచ్చు. కానీ చాలా ఈజీగా ఉద్వేగం చెందే, ఇంప్రెషనబుల్‌గా ఉండే ఆ ఎదిగే పిల్లల్లో ఇవి ఒక ఎక్సైట్‌మెంట్నీ, థ్రిల్‌నీ, అప్పుడప్పుడూ అవి చేసి చూడాలనే ఆకాంక్షనీ కలిగిస్తాయని మీకు ఎప్పుడైనా తట్టిందా? ఇవి చాలవన్నట్లు కేబుల్ టీవీల్లో వచ్చే అడ్డమైన సినిమాలూ ఎటువంటి విచక్షణా లేకుండా చూడ్డం.

ఈ మధ్యన హేండ్సమ్ హీరోలు, టీనేజ్ హీరో యిన్లతో కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతూ సూపర్ హిట్స్ ఐపోతున్న లవ్ స్టోరీలు పిల్లల్ని బాయ్, గర్ల్ ఫ్రెండ్స్‌ని వెతుక్కునేలా చేస్తున్నాయి. ఈ వయసులో హెల్దీ ఫ్రెండ్‌షిప్ ఈజ్ ఫైన్. కానీ, లవ్వెఫైర్స్, ఫ్రీ సెక్స్ తప్పనీ, హద్దులు తెలుసుకోవాలనీ, వాళ్లకి తెలియదు. ఆ థ్రిల్, ఎక్సైట్‌మెంట్స్‌లో వాళ్లూ ఎవ్వర్నీ అడగరు. అడుగుదామన్నా పేరెంట్స్ తంతారన్న భయం అడగనివ్వదు.

అందుకే, తల్లి తన కూతురికి బెస్ట్ ఫ్రెండ్‌లా, ఎప్పుడూ అర్థం చేసుకుని మంచి సలహా ఇవ్వగల వ్యక్తిగా ఉంటే, మన పిల్లల్ని సమయానికి ఆదుకుని, సరిదిద్దుకోగల అమూల్యావకాశం మనకి దొరుకు తుంది. మీరేమంటారు?"

కోపాలు తగ్గిపోయి, అప్పటికే ఆవిడ చెప్తున్న

రీజనబుల్ ఆర్గ్యుమెంట్స్‌ని తదేకంగా వింటున్న పేరెంట్స్, "ముమ్మాటికీ ఒప్పుకుంటా" మన్నట్లుగా తలలూపారు.

"వెల్‌సెడ్ డాక్టర్!"

"యూ ఆర్ రైట్ మేడమ్!" అని ఉత్సాహంగా అరిచారు.

"థాంక్యూ! పిల్లలు చిన్నవాళ్లే అయినా వాళ్లకీ వాళ్ల అహం (ఈగో) ఉంటుంది. అందుకే ఏదైనా తప్పు లేదా పొరపాటు చేసినప్పుడు మన దగ్గరకొచ్చి చెప్పుకోగానే తిట్టామనుకోండి, ఆ అహం దెబ్బతిని, క్రమంగా మరి మనకి ఏదీ చెప్పరు. అలా కాకుండా, ఓపిగ్గా, "ఇది ఈ కారణం వల్ల తప్పు. మరి చేయకూడదు." అంటూ అంతా వివరించి, మృదువుగా మందలించాలి. చాలా కోపం వచ్చినా, నిగ్రహించుకోవాలి. కోపం, అరుపులు వల్ల మీరు ఏమీ సాధించలేరు. అది మొదట్లో కష్టంగా అనిపించినా, నిగ్రహం వల్ల మీరు ఎప్పుడూ అప్పర్ పొజిషన్లో ఉంటారు. ఎలాంటి దాన్నైనా బాగా కోప్ చెయ్యగల్గుతారు. స్వేచ్ఛని ఇస్తూనే, ఉంచాల్సిన చోట హద్దుల్లో ఉంచారంటే మీకు మీ పిల్లల పూర్తి గౌరవం, ఆదరణ, నమ్మకం సర్వం లభిస్తాయి. ట్రై చేసి చూడండి. మీ మనసుకీ, ఇంట్లో అరుపులూ, కేకలూ, దెబ్బలూ లేకపోవటంతో ఎంతో ప్రశాంతంగా, రిలాక్సింగ్‌గా ఉంటుంది. టీనేజర్స్‌ని మీ ఈక్వల్స్‌ని ట్రీట్ చేసినట్లు చెయ్యాలన్నది చాలా ముఖ్యమైన అంశం. 'ఎడాలసెంట్స్‌ని' మేనేజ్ చెయ్యటం కత్తిమీద సాములాంటిది. టీనేజ్‌లో వచ్చే ఇన్‌ఫాచుయేషన్స్‌ని కామ్‌గా, కూల్‌గా ట్రీట్ చెయ్యాలి. అంతేగాని, తిట్టటం, కొట్టటం లాంటివి చేయటం వల్ల, పిల్లలు పేరెంట్స్‌ని ప్రత్యర్థుల్లా భావించి, అసలు చెప్పిన మాట వినక, ఆ ఉక్రోషంలో అర్థం చేసుకోక మొండికెత్తిపోతారు. దాంతో పరిస్థితి చెయ్యి దాటిపోతుంది. అప్పుడు తిలోదకాలివ్వటం తప్ప మీరు పరిస్థితిని మెరుగుపరచలేరు.

నిజమే! ఇన్నాళ్లూ అరచేతుల్లో అతి ప్రేమగా పెంచిన పిల్లలు, ఎవడికోసమో మనల్ని కాలదన్ని వెళ్ళిపోబోతున్నారంటే చాలా ఘోరంగా, వెన్నుపోటు తిన్న భావన రావడం సహజాతి సహజం.

అది అణుచుకుని, పరిస్థితిని ఎలా చాకచక్యంతో టాకిల్ చెయ్యాలన్నది ముఖ్యమని గ్రహించండి.

నిజానికి అమ్మాయి లవర్ గురించిన కోపం కంటే, ఏకాగ్రతతో చదువుకోవాల్సిన వయసులో ఇలా ప్రక్కదారి పడుతోందే అన్నదే కదా మీ ఆవేదన. అందుకే, మీ భావాల్ని ఆవేశాన్ని విశ్లేషించుకుని, ఆ తర్వాత కామ్‌గా, గంభీరంగా-

"ప్రస్తుతం అన్నీమరిచి, ప్రక్కకు పెట్టి, ఏకాగ్రతతో దృష్టినంతా చదువుపై కేంద్రీకరించి, లెక్చరరో, డాక్టరో ఇంజనీరో - ఏదో అయి, నీ కాళ్లమీద నువ్వు నిలబడే స్వశక్తి వచ్చాక, "ఇతన్ని చేసుకోవాలనుకుంటున్నాను" అని చెప్పు! మేమిద్దరం అక్షింతలు తీసుకుని, ఆశీర్వదించటానికి రెడీగా ఉంటాం" అని చెప్పారనుకోండి. మీ అమ్మాయి మరి ఎదురు చెప్పదు సరికదా, మిమ్మల్ని ఆప్తమిత్రుల్లా భావిస్తుంది.

నేను చెప్పినదంతా వృథాగా పోదనీ, మీరిదంతా పునరావలోకనం చేసుకుని, విశ్లేషించి చూసుకుని, మీ పిల్లల జీవితాన్నిచక్కగా మలుస్తారని ఆశిస్తున్నాను", అని ముగించింది.

## వీడియో లో...




### పుష్పాంజలి

సినిమాలలోని పాటల సన్నివేశాలతో కూర్చిన గీతమాలికలు వీడియో కాసెట్లుగా కొన్ని వచ్చాయి. అయితే భక్తి పాటలను మాత్రమే గ్రహించి, పొందు పరచిన కేసెట్లలలో పేర్కొన దగ్గది - కిరణ్ వీడియోస్ విడుదల చేసిన - 'పుష్పాంజలి' భక్తి గీతమాలిక.

నాటి 'వేంకటేశ్వర మహాత్మ్యం నుంచి, నేటి 'సీతారామయ్యగారి మనవరాలు' వరకు పదిహేడు సినిమాల నుంచి ముప్పై భక్తి గీతాలను ఎన్నిక చేసి కూర్చిన ఈ కాసెట్లో పాట సన్నివేశాలన్నీ భక్తులని అలరించేవే అయినా వాటిల్లో మళ్లీ మళ్లీ చూడాలనిపించేవి - 'సాయి శరణం...బాబా శరణం' (షిర్డీసాయి బాబా మహాత్మ్యం), 'నారాయణ, హరినారాయణ', 'పాలకడలిపై శేషశైలమున పవళించే దేవా' (రెండూ 'చెంచులక్ష్మి'), 'నమో నమో నటరాజ నమో' (నాగుల చవితి), 'రారా కృష్ణయ్యా దీనులను కాపాడ' (రాము), 'పూజలు చేయ' (పూజ), 'చల్లని తల్లిమీనాక్షి' (మధుర మీనాక్షి), 'జీవము నీవేకదా' (ప్రహ్లాద), 'శివ శివ శంకర' (భక్త కన్నప్ప), 'శేషశైలావాస' (శ్రీవెంకటేశ్వర మహాత్మ్యం), 'వెంకటేశ్వర సుప్రభాతం' (సీతా రామయ్య గారి మనవరాలు).

కిరణ్ ఎలక్ట్రానిక్స్ పంపిణీ చేసిన ఈ వీడియో కేసెట్ భక్తి పాటలపై ఆసక్తి గల వనితలని ఆకర్షిస్తుందనడంలో అతిశయోక్తి లేదు.

—లక్ష్మి

సైకియాట్రిక్ సెషన్‌లా నడిచిన ఆ ఉపన్యాసానికి సరిగ్గా పదిహేను నిమిషాలు పట్టాయి! అంతే.

సర్వం మరిచి, అంతా ఉత్కంఠగా, ఏకదీక్షగా వింటున్న పేరెంట్స్‌కి, ఆవిడ ముగించిందని తెలియటానికి క్షణకాలం పట్టింది. కరతాళధ్వనులు మిన్ను ముట్టాయి...

మర్నాడు స్కూల్ ఆడిటోరియం ఇంకోరకం ఆడియన్స్‌తో నిండింది! అక్కడ టీనేజర్స్ సందర్నీ సమావేశపరిచారు.

"ఈ రోజు ఈవిడ ఏం చెప్పబోతోందన్నది జాగ్రత్తగా నోట్ చేసుకోండి. మళ్ళీ మళ్లీ ఈ అమూల్యావకాశం రాదు మనకి. ఫ్యూచర్‌లో మనమే పిల్లలకి కొన్ని చెప్పగలిగి ఉండాలి," అని హెచ్.ఎమ్. చండీదేవి గట్టిగా హెచ్చరించటంతో టీచర్లంతా కూడా ఆడిటోరియంలో కూర్చుని, డా॥ సుముఖి కోసం వెయిట్ చేస్తున్నారు.

హెచ్.ఎమ్‌తో పాటు డయాస్ మీది కొచ్చి సమావేశమై ఉన్న స్టూడెంట్స్‌నందర్నీ ఒకసారి కలియచూసి, చిరునవ్వు నవ్విన డాక్టర్ సుముఖిని చూసి, స్టూడెంట్స్‌తో పాటు టీచర్లు కూడా ఆశ్చర్యపోయారు.

పోనీటైల్, హై హీల్స్, ఆరెంజ్, గ్రీన్ కాంబినేషన్లో సెల్వార్ సెట్ వేసుకుని, అందంగా, సౌమ్యంగా, టీనేజర్లలో కలిసిపోయే ఇంకో టీనేజర్‌లా ఉంది సుముఖి!

ఎవరో పెద్దావిడ సుత్తేయడానికి వస్తోందని "బలవంత బ్రాహ్మణార్థానికి" కూర్చున్నట్లు అసహనంగా కూర్చున్న అమ్మాయిలంతా స్మార్ట్‌గా ఉన్న ఆ డాక్టర్ని చూస్తూనే ఇష్టపడటమే కాదు ఫ్రెండ్లీగా ఫీలయి, వెంటనే రిలాక్సయ్యారు.

మంచి తెలివితేటలు, దేంట్లోనైనా ధైర్యంగా ముందంజ వేయగల సాహసం గల విలక్షణమైన టీచర్ చందన. ఆకర్షణీయంగా, స్టైలిష్‌గా ఉంటూ, స్టూడెంట్స్‌తో ఫ్రెండ్లీగా ఉండే ఆ ఇంగ్లీష్ టీచర్ అందరు స్టూడెంట్స్‌కీ ఒక ఫేవరిట్ పెర్సన్. ఇప్పుడు డాక్టర్ సుముఖిని, ఆమె ప్రొటజీని తృటిలో అర్థం చేసుకున్న చందన, "ఎంతైనా డాక్టర్! అందులోనూ, గైనకాలజీ లోనూ, సైకియాట్రీలోనూ దిట్ట! ఈ టీనేజర్లని ఎలా ఆకట్టుకుని తన పట్ల సుముఖుల్ని చేసుకుందో - క్షణంలో -" అని మెచ్చుకోకుండా ఉండలేకపోయింది.

"డియర్ టీనేజ్ ఫ్రెండ్స్!

మీలాగే నేనూ ఒకప్పుడు స్టూడెంట్‌నే! కొన్ని విషయాలు తెలియక, పెద్ద వాళ్లు చెప్పటానికి సంకోచించటం వల్లా కొన్ని ఇబ్బందులు పడ్డాను కూడా! ఆ ప్రాబ్లెం మీకు రాకుండా మీ పేరెంట్స్ మీకు చెప్పటానికి కాస్త తటపటాయించే విషయాల్ని - అంతేకాక, మీరింకా పసిపాపలు, మీకేమీ తెలియదని, "అప్పుడే" చెప్పడం ఎందుకు లెమ్మని అనుకుంటున్న వాటిని డాక్టర్‌గా మీకు విశదీకరించి చెప్పి, మీ అనుమానాల్నీ, భయ సందేహాలని నివారించటానికి వచ్చాను..." ఆగింది క్షణకాలం.

"యు ఆర్ వెల్‌కమ్, డాక్టర్" ఎవరో పిల్ల ఉత్సాహంగా అరిచింది. అంతా చిరునవ్వులు చిందిస్తుంటే, ఆ దిశలో చూస్తూ, చిరునవ్వుతో "థాంక్యూ" అనేసి, కొనసాగించింది.

"మీ మంచి కోసం, అభివృద్ధి కోసం అహర్నిశలూ ఆలోచించే తల్లిదండ్రుల నిస్వార్థ ప్రేమకి ప్రతిగా మీరు చెయ్యగలిగింది ఒక్కటే - బాగా చదువుకుని, జీవితంలో అంచెలంచెలుగా పైకి రావాలి. మీ ఇండివిడ్యువల్ ఐడెంటిటీని చూసి, మీ పేరెంట్స్ గర్వంతో పొంగిపోయేలా చెయ్యాలి గాని, మీ ప్రవర్తనకి కుంచించుకు పోయేలా కాదు...

స్కూలు, కాలేజీల్లో, చదువు మీద దృష్టి కేంద్రీకరించాల్సిన తరుణంలో ప్రేమ లేఖలు, బాయ్‌ఫ్రెండ్స్, లవ్వెఫైర్లు అన్నవి "చదువు" అనే వైకుంఠపాళి లోని చిన్న చిన్న పాముల్లాంటివి. (ఆ ఉపమానం చాలా నచ్చటంతో అమ్మాయిలంతా పడీపడీ నవ్వారు...)

వాటిని సీరియస్‌గా తీసుకున్నారో- అవి పెద్దపాము లాగా తయారై మీ భవిష్యత్తునే కబళించి వేస్తాయి.

ఈ లేత వయసులో ఎలాంటి వాణ్ణి జీవిత భాగ స్వామిగా ఎంచుకోవాలన్నది సినిమాల్లో చూపించి నంత ఈజీ విషయం కాదు. సినిమా ఎంటర్‌టైన్ మెంట్ కోసం మాత్రమే, కానీ, ఇది జీవితం. మీరు చేసుకునే రోజు వస్తుంది - కానీ, వెయిట్ ఫర్ ఇట్.

ప్రస్తుతం మీకు మానసిక పరిపక్వత లేదు. తెల్లని వన్నీ పాలు, అని నమ్మేసే అమాయకులు, ముగ్ధలు మీరింకా!''-

అందరికేసీ స్వీపింగ్ గ్లాన్స్‌లో చూసి, అభిమా నంగా నవ్వింది. స్టూడెంట్స్ ఎటెన్షన్‌ని అయస్కాంతంలా ఆమె ఆకర్షించుకోవటాన్ని గమనిస్తూ, అచ్చెరు వందారు స్టాఫ్.

-''మాకు పరిపక్వత లేదు' అని అంటే మేం ఊరుకోము! మాకూ తెలును - పాలేవో నీళ్లేవో-'' అని, ఇప్పుడే కష్టాలు కొని తెచ్చుకుంటాం అన్నారను కోండి - ఇంక మీ ఇష్టం! గుర్రానికి దాహంగా ఉందని దాన్ని నీళ్ల దగ్గరికి తీస్కెళ్లగలం గాని, త్రాగనని అది మొరాయిస్తే మనం తాగించలేం కదా! అలాగే మీ మేలు కోరి సలహా ఇవ్వగలం - మీరు వినిపించుకోకపోతే ఇంకేం చేయగలం - అంతే-

ఇంట్లో మీ అమ్మలు - ''మొగపిల్లల్తో స్నేహాలు వద్దు - ముల్లొచ్చి అరిటాకుమీద వడ్డా - అరిటాకెళ్లి ముల్లు మీద వడ్డా, నష్టం అరిటాకుకే'' అని పూర్వా పరాలు వివరించకుండా మీకు ఆంక్షలు పెడుతూ ఉండి ఉంటారు, ఔనా??'' అడిగింది డా॥ సుముఖి

''యా!'' అంటూ గబగబా తలలాడించారు కొందరు.

''మా అమ్మా అలాగే చెప్పేది!!!'' అని సుముఖి అనడంతో ఒక్కసారిగా నవ్వులతో ఆడిటోరియం మార్మోగిపోయింది. ఎప్పుడూ సీరియస్‌గా ఉండే హెచ్.ఎమ్. చండీదేవి కూడా నవ్వేచ్చింది.

''కానీ, నేను వివరించి చెప్తాను-

విజాతిధృవాలు ఆకర్షించుకోవటం సైంటిఫిక్‌గా ఎంత కరెక్టో టీనేజ్ అమ్మాయిలు అబ్బాయిలు ఒకరి పట్ల ఒకరు ఆకర్షితులవటం అంతే సహజం. మొదట ఒకర్నొకరు ఊరికే చూసుకోవడాలూ, చిరు నవ్వులతో మొదలైన స్నేహం, కబుర్లు, ఆపైన ప్రేమ లేఖలూ, ఫలానా చోట కలుద్దామనే సందేశాలూ తో స్కూలెగ్గొట్టి మాట్నీ షోల్లో కలుసుకోడం దాకా వస్తుంది. అక్కడ ఒకరి చేతులు ఒకరు పట్టుకోవడాలూ, ఆపైన అచ్చం సిన్మాలో యువజంటలాగే ''ఐలవ్యూ' అని చెప్పుకోడాలూ చేస్తారు... నాకు తెలుసు - ఎందుకంటే నేనూ మీ వయసులో అలా చేసిన దాన్నే..'' చిలిపిగా చూసింది - పిల్లల్ని ఎంకరేజ్ చెయ్యటానికి-

ఒక్కసారిగా కలకలం! కిలకిల నవ్వులూ, గుస గుసలతో సందడిగా తయారైంది! కేరింతలు కొట్టి మరీ ఎంజాయ్ చేశారు పిల్లలంతా.

''కానీ ఇక్కడితో కథ కంచికి వెళ్లిపోవాల్సిందే! ఎందుకంటే ముందర చదువులు పూర్తి చేసుకుని, ఉద్యోగాలు సంపాదించి, ఆపైన పెళ్ళి, సెక్స్ గురించి ఆలోచించడం అన్ని విధాలా మీకే మంచిది. లేదూ - ఇప్పుడే సెక్స్ గురించి ఆలోచిస్తాం - తెలుసుకుంటాం! అన్నారనుకోండి - దానివల్ల మీ సోకాల్డ్ బాయ్ ఫ్రెండ్‌కి ఏ నష్టం రాదు. కానీ వాళ్లతో హద్దులు మీరి ప్రవర్తించటం వల్ల నష్టపోయేది ఆడపిల్లలే కనుక అరిటాకు ముల్లు సామెత వల్లిస్తూంటారు మన పెద్దలు. నష్టపోడమంటే - యుమే గెట్ ప్రెగ్నెంట్. అప్పుడింక ఏం చేస్తారు! పేరెంట్స్ మిమ్మల్ని చూసి కృంగిపోతారు. సమాజం మిమ్మల్ని ఆదరించదు. చదువుల్లో వెనుకబడి ఫెయిలైపోవచ్చు. ఇవన్నీ చేతు లారా తెచ్చుకుంటారా?

లేక ఎప్పుడు చెయ్యాల్సినవి అప్పుడు చేసి, జీవితంలో పైకొస్తారా? మొగపిల్లలతో ఫ్రెండ్లీగా ఉండ టంలో తప్పు లేదు. దానిలో మోహానికీ, ప్రేమ లేఖలకీ, పిక్నిక్‌లకీ తావివ్వకండి. అవాంఛనీయమైన ఫలితాల్ని మీకు మీరే నిగ్రహంతో, ఆపగలరు.

కాని కొన్ని పరిస్థితుల్లో, ఆడపిల్లలు శారీరక దుర్బ లత్వం వల్ల తమని తాము కాపాడుకోలేక, కామాంధుల దౌర్జన్యానికి గురై, శీలాన్ని కోల్పోవచ్చు - దాన్నే 'రేప్' అంటారని మీకు తెలుసు కదా - రైట్ - అలాంటప్పుడు ''శీలం పోతే ఇంక జీవితం లేదనే'' వెర్రి నిశ్చయానికి రాకండి. ఆ ఆలోచన తప్పు. వెయ్యి రూపాయలు పర్సులో పెట్టుకుని రోడ్డు మీద పోతుంటే ఎవడో పిక్‌పాకెట్ దాన్ని లాక్కుని పారిపోతాడు - ఏం చెయ్యగలం? అందులో మన తప్పేమిటి? ఏమీ లేదుకదా? ''రేప్'' చెయ్యబడటం కూడా అచ్చం అలాంటిదే!''

''హియర్! హియర్!'' చప్పట్లు కొట్టింది చందన. ఆమెతో పాటు అంతా ఉత్సాహంగా డా॥ సుముఖికి వంతపాడారు.

''సినిమాల్లోనూ కథల్లోనూ చెప్పినట్లు ఎవడైనా రేప్ చెయ్యగానే ప్రెగ్నెన్సీ వచ్చి తీరాలని లేదు. రాదు కూడా. ఒకవేళ వచ్చినా, అశుద్ధం మీద పడితే ప్రక్షాళన చేసుకున్నట్లు ఎబార్షన్ చేయించుకోవచ్చు. ఇంతోటివాటికీ ఆత్మహత్యలు చేసుకోనక్కర్లేదు - అన్నది అర్థం చేసుకోండి.

అలాగే, సినిమాలూ, మిల్స్ అండ్ బూన్ రొమా న్సులూ చదివి, ప్రభావితమై బాయ్ ఫ్రెండ్స్ వెనక పరుగులు తీసి భవిష్యత్తు అంధకార బంధురం చేసుకోకండి. మీ బెస్ట్ ఫ్రెండ్ మీ మమ్మీ. మిమ్మల్ని అర్థం చేసుకుని కంటికి రెప్పలా కాపాడుకుంటుంది. ఏది జరిగినా, మీరేది చేద్దామనుకున్నా ముందర మీ మమ్మీతో డిస్కస్ చెయ్యటం మీకే చాలా మంచిది. ఇంక మెడికల్‌గా మీకే భయనందే హాలున్నా నేనున్నాను. యు ఆల్ ఆర్ వెల్‌కమ్. ఆల్ ద బెస్ట్-''

డాక్టర్ సుముఖి : ఆ స్టూడెంట్స్ దృష్టిలో ఒక వి.ఐ.పి. అయిపోయిందని వేరే చెప్పక్కర్లేదేమో! హెచ్.ఎమ్, స్టాఫ్‌తో సహా అంతా స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు.

హెచ్.ఎమ్. తన రూంలో కూల్ డ్రింక్స్ గ్రటాల మధ్య డా॥ సుముఖి యొక్క స్పీచ్, అందులో కొన్ని పాయింట్సు తన నెంతలా ఆకర్షించి, ప్రభావితం చేశాయో చెప్తోంది.

''డాక్టర్! మీరే ఆఫర్ చేసి వచ్చి మాట్లాడారు. మీకు మేమెంతో ఋణపడి ఉన్నాం. అన్నట్లు ఎన్ని సార్లు ఎంతలా అడిగినా చందన నాకు చెప్పడానికి నిరాకరించింది. ఆ పిల్ల తల్లి తండ్రులకి, ముఖ్యంగా చండశాసనురాలైన తల్లికి భయపడి, ఇంట్లో చెప్పన నటంతో చందనే అన్నీ చేయించిందిట. స్టాఫ్ ముందర నేనూ, చందనతో వెళ్లానని చెప్పుకున్నాను. ఇంతకీ ఆ స్టూడెంట్ ఎవరు? హెచ్.ఎమ్.గా తెలు సుకోవాలనుకుంటున్నాను.''

చిన్నగా నవ్వింది సుముఖి.

''నా స్పీచ్ మిమ్మల్ని ప్రభావితం చేసిందనీ, మీ పిల్లలకి మీరో మంచి ఫ్రెండ్‌గా ఉంటాననీ అన్నారు - నిజంగానే ఆచరణలో పెడతారా?''

''తప్పక పెడతానండీ. మీ స్పీచ్ విన్న పేరెంట్స్, పిల్లలూ చాలా మంది బెనిఫిట్, అయ్యారు. వాళ్లల్లో నేనూ ఒకర్తినని నిస్సంకోచంగా చెప్పగలను. పాపం ఇన్నాళ్లూ నా ఐరన్ డిసిప్లిన్‌లో మగ్గిపోతున్న పిల్లలకి మీరో దేవుడిలా కనిపిస్తారు...'' నవ్వింది గట్టిగా.

''ఇప్పుడు ఇంటికెళ్లాక మీ ప్రవర్తన, అండర్ స్టాండింగ్ బిహేవియర్‌తో కాస్త ప్రేమగా, ఆర్ద్రంగా ప్రవర్తిస్తే, మీ అమ్మాయికి మీరే ప్రత్యక్షదైవం అవుతారు. మీరు గీసిన గీటుని ఆ పిల్ల ఇంక జవదాటదు... ఎందుకంటే, నేను ఎబార్షన్ చేసి, ఆత్మహత్య నించి కాపాడింది మీ అమ్మాయి నవ్యనే కనుక... □

## సంగీత వని(త)



### శ్రీ లక్ష్మీ హయగ్రీవ స్తోత్రమాల

మన సాంప్రదాయ భక్తిగీతాలను, స్తోత్రములను పాడడంలో తమకు తామే సాటి అనిపించుకున్న బాంబే సిస్టర్స్ సి. లలిత, సి. సరోజ పాడిన ఈ కేసెట్‌లో మొదటివైపు - శ్రీ లక్ష్మీ హయగ్రీవ పంచరత్నం, శ్రీ హయగ్రీవ కవచం, రెండోవైపు శ్రీలక్ష్మీ హయవదన రత్నమాల స్తోత్రం వున్నాయి. వీటికి కర్ణపేయమైన బాణీలను సమకూర్చారు శ్రీ ఎల్. కృష్ణన్.




### డబల్ వీణ
### శాంతిరావు

సుప్రసిద్ధ వీణా విద్వాంసులు శ్రీ చిట్టిబాబు శిష్యురాలు శ్రీమతి శాంతిరావు మన దేశపు సాంస్కృతిక రాయబారిగా వివిధ దేశాలు పర్య టించారు. విదేశీయుల్ని మన శాస్త్రీయ వాద్య సంగీతంవైపు విశేషంగా ఆకర్షించారు.

తంజావూరు సుబ్రహ్మణ్యం (మృదంగం), కె. నాగరాజారావు (ఘటం) సహవాద్య గోష్ఠిగా, శాంతి రావు వీణావాద్యం ఈ కేసెట్‌లోని మొదటివైపు మొదటి గీతం త్యాగరాజకృతి - గౌరీ మనోహరీ రాగంలోని 'గురులేఖ ఎటువంటి'..లోనే అలరి స్తుంది. ఈ కేసెట్‌లో మూడు త్యాగరాయకృతులతో పాటు స్వాతి తిరునాళ్ (కృపయపాలయ), పురందర దాసు ('జగదోద్ధారణ'), ముత్తుస్వామి దీక్షితర్‌ల ('మీనాక్షిమేముండం')ను చేర్చడం వన్నె తెచ్చింది.

కర్నాటక సంగీతాభిమానుల మెప్పుపొందే స్థాయిలో, మధుర సంగీతాన్ని వీణమీద మ్రోగించిన శాంతిరావు, గురువును మించిన శిష్యురాలనిపించు కొన్నారు.

సంగీతావారు వెలువరించిన పై రెండు క్యాసెట్లు ఒక్కొక్కటి రూ. 35/-